# నవంబర్ 8 న బీ సీ కమిషన్ ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫిర్యాదుల స్వీకరణ

**–జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ నేతృత్వంలో నవంబర్ 8వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా (మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల) జిల్లా ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు నమోదిత లేదా నమోదు కానీ అసోషియేషన్లు, సంఘాల ప్రతినిధులు వారికి అవసరమైన రిజర్వేషన్ దామాషాను, వాదనలను, ఆక్షేపణలు లేదా సలహాలు, అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు.బి.సి లకు స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాశాను క్షేత్రస్థాయిలో ఆయా సంఘాల నుండి స్వయంగా తెలుసుకునేందుకు బి. సి కమిషన్ బృందం అక్టోబర్, 28 నుండి నవంబర్ 13 వరకు రాష్ట్రంలోని ఆయా ఉమ్మడి జిల్లాలలో పర్యటించి సమాచారం సేకరిస్తుందనీ అందులో భాగంగా నవంబర్ 8న మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందానికి అందజేయవచ్చును. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి (6) సెట్లను మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.మరిన్ని వివరాల కొరకు http://www.telangana.gov.in వెబ్ సైట్ ను శోధించవచ్చుఅని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పది నాణాలను రోజువారి లావాదేవీలలో వినియోగించుకోండి

**–నిజం కంటేముందు అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తుంది**

**–గంగవరం రామకృష్ణారెడ్డి**




**నీలగిరి ఎక్స్‌ప్రెస్ న్యూస్ వనపర్తి జిల్లా :** భారత రిజర్వ్ బ్యాంక్ ముద్రించిన అన్ని రకాల ?10 ల కైండ్లను(10? రూపాయి నాణా లు ) కొద్దికాలంగా చలామణి అవతలేవని తప్పుడు సమాచారం వైరల్ అయింది, ఇది తప్పుఅన్న సమాచారాన్ని అందరూ స్వీకరించాలని ప్రజల లావాదేవీల్లో నేడు వినియోగించుకోవాలని, ప్రజలందరికీ దీని మీద ఉన్న అపోహలను తొలగించాలని తొలగించే బాధ్యత బ్యాంకర్ల పైన, మరియు రెవెన్యూ అధికారుల పైన ఉందని వనపర్తి కాంటెస్టడ్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మీడియా ఎంత అభివృద్ధి చెందినప్పటికీ కొన్ని అంశాలు సమాజంలో తొందరగా వ్యాప్తి కావని, నిజాల కంటే అబద్దాలు త్వరగా ప్రపంచాన్ని చుట్టేస్తాయని ప్రజలు మంచి కంటే చెడును ఎక్కువగా యాక్సెప్ట్ చేస్తారని కొంతమంది ఆకతాయిల చర్యలవల్ల తప్పుడు సమాచారం సమాజంలోకి స్ప్రెడ్ అవుతుందని అలాంటి విషయాలను గమనించి సామాజికవేత్తలు, అధికారులు వెంటనే తమ దృష్టికి వచ్చినటువంటి నిజాలను వాస్తవాలను ఎప్పటికప్పుడు వైరల్ చేయాలని, ప్రతి బ్యాంకులో చలామణిలో ఉన్నవి చలామణిలో లేనివి ప్రజలకు ఉపయోగపడే కొన్ని విధివిధానాలను డిస్ప్లేలో పొందుపరచాలని ఆయన అన్నారు.

## కల్వకుర్తిలో కేవీయన్ రెడ్డికి ఘన సన్మానం



**కల్వకుర్తి, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి మండల కేంద్రంలో దీపావళి పండుగను పురస్కరించుకొని, ప్రముఖ న్యాయవాది, ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్, కొండారెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, కేవీయన్ రెడ్డి గారిని పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. మల్లెపల్లి జగన్ మాట్లాడుతూ, ఉమ్మడి పాలమూరు జిల్లాలో పోరాటాల యోధుడు, ఉద్యమకారుడు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గురించి ఎన్నోసార్లు పాదయాత్రలు, పోరాటాలు చేసిన వ్యక్తి కేవీయన్ రెడ్డి అని కొనియాడారు.

## యురేనియం తవ్వకాల పై భగ్గుమన్న ప్రజలు




**దేవనకొండ నవంబర్,1(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల, పి.కోటకోండతో పాటు పలు గ్రామాల్లో యురేనియం తవ్వకాలపై ప్రజల్లో ఆందోళన జ్వాలలు ఎగసిపడుతున్నాయి. శుక్రవారం ఈ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. తమ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు నిర్వహించడం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తులు రోడ్లపైకి వచ్చి ట్రాక్టర్లు, రాళ్లను అడ్డం పెట్టి అన్ని రకాల వాహనాల రాకపోకలు నిలిపివేసి తమ నిరసన వ్యక్తం చేశారు. “యురేనియం తవ్వకాలు జరగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి” అంటూ వారు డిమాండ్ చేస్తున్నారు.

## ‘కర్నూలు జిల్లాలో ఉల్లి రైతులను ఆదుకోవాలి



**కర్నూలు 1, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కర్నూలు నగరంలోని వ్యవసాయ మార్కెట్లో ఉల్లిని కమీషన్ ఏజెంట్లు సరిగ్గా కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం అన్నారు. శుక్రవారం కర్నూలులో జిల్లా ఉద్యానవన శాఖ ఏడీ రామాంజనేయులును కలిసి వినతిపత్రం అందజేసి, మాట్లాడారు. తక్షణమే ఏరోజు వచ్చిన ఉల్లిని అదేరోజు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఉల్లి రైతులను ఆదుకోవాలని, తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**ఆదోని 1, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కర్నూలు జిల్లా ఆదోనిలో శుక్రవారం పెను ప్రమాదం తప్పింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పాత ఓవర్ బ్రిడ్జి వెళ్తున్న ఓ కారు అదుపు తప్పి బ్రిడ్జి రక్షణ గోడను ఢీకొట్టింది. దీంతో కొంత నిర్మాణం కిందకి ఊడి పడిపోయింది. అంతేకాదు.. కారు ఒక టైరు బ్రిడ్జి నుంచి కిందకి వేలాడింది. డ్రైవర్ బ్రేకులు వేయడంతో అక్కడే ఆగిపోయి పెను ప్రమాదం తప్పింది. ఇలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరారు.

## వెల్దండలో ఎల్ఆర్ఎస్ పరిశీలన



**వెల్దండ, సెప్టెంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలో 2020లో టిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ ప్రజలు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్నారు. 2023లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారందరికీ సానుకూలంగా స్పందించి, ఎల్ఆర్ఎస్ పై కీలక నిర్ణయం తీసుకుంది.ఉన్నతాధికారులు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారందరికీ డాక్యుమెంట్లు పరిశీలించి ప్రొసీడింగ్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు, వెల్దండ మండల గ్రామ కార్యదర్శి గిరి మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న గ్రామ ప్రజలు తమ ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్స్ మరియు ఈసీ తీసుకురావాలని, గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గరికి తీసుకురావాలని తెలిపారు. డాక్యుమెంట్లు పరిశీలించి త్వరలో ప్రొసీడింగ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు.

## రిటైర్డ్ ఆర్టీసిమురళీకృష్ణని ఘనంగాసన్మానించిన కాలనీ వాసులు



**వనపర్తి నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి జిల్లా కేంద్రం లోని వనపర్తి ఆర్టీసి డిపోలో కంట్రోలర్ గా,పనిచేస్తూ నేడు ఉద్యోగవిరమణ చేసిన, టీచర్స్ కాలనీ వాసి అయిన గుగ్గిళ్ళ మురళీకృష్ణని ఆయన స్వగృహంలో పలువురు కాలనీవాసులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ లీడర్ దాడి యోగానంద రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా ఆర్టీసీలో కండక్టర్ గా,కంట్రోలర్ గా,ప్రజలకు,ఆర్టీసీ సంస్థకు ఎనలేని సేవ చేసిన,అందరివాడు,మృదుస్వభావి,నిగర్వి,నిరాడంబరుడు, ఆయన శేష జీవితం,సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సన్మానం కార్యక్రమంలో పబ్బ మన్మథ గౌడ్, సాదత్ భాయ్,వనపర్తి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు,26 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షఫీ,రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి, ఉమ్మల్ల చంద్రయ్య,ఇరిగేషన్ ఉద్యోగి,మద్దిలేటి తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై దాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

**రేవల్లి ఎస్ఐ రాము**



**రేవల్లి నవంబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రేవల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు ఆరు గాలం పండించిన వరి ధాన్యం,మొక్కజొన్న గింజల కుప్పలు రోడ్డుపై ఆరపోసి ప్రమాదాలకు కారణం కావద్దని రేవల్లి మండల ఎస్సై రాము పేర్కొన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయడం మూలంగా వాహన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ఆస్కారం ఉంటుందన్నారు. రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోసి ప్రమాదాలకు ఆస్కారం ఇవ్వద్దని ఒకవేళ ధాన్యాన్ని ఆరబోస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి

**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



**వనపర్తి నవంబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.శుక్రవారం వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా వనపర్తి జిల్లాలోని మత్స్య కార్మిక సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు.పుట్ట బాలరాజు, వాకిటి సత్యం, సంద రంగస్వామి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

## చికిత్స కోసం ఎల్ఓసి అందజేసిన డాక్టర్ జి చిన్నారెడ్డి



**వనపర్తి నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కేంద్రం 6వ వార్డు కు చెందిన గొడుగు సాయి లీల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె అనారోగ్య పరిస్థితి పై జిల్లా కాంగ్రెస్ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నందిమల్ల యాదయ్య రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వము నుండి సహాయం అందించాలని కోరగా వెంటనే స్పందించిన డాక్టర్ జి చిన్నారెడ్డి ఆమెకు 1,50,000 వేల రూపాయలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి శనివారం డాక్టర్ జి చిన్నారెడ్డి నివాసంలో ఆమె భర్త గొడుగు నరసింహ కు ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబం యొక్క ఆర్థిక స్థితిని తెలుసుకొని అనారోగ్యముతో, ఆపదలో అండగా ఉన్న డాక్టర్ జి చిన్నారెడ్డికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు కమర్ మియ్యా, నందిమల్ల యాదయ్య, గోకం బాలరాజు, సూగురు చెన్నయ్య, రంగం నాగన్న, పుల్యా నాయక్, కృష్ణా నాయక్, కనిపెట్ట రాములు, రంగం కురుమూర్తి, కళ్యాణ నాయక్, పిఆర్ఓ భాస్కర్, ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## శ్రీశైలం ఆటో యూనియన్ వర్కర్స్ చొరవతో రోడ్డు మరమ్మతులు



**శ్రీశైలం 1, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీశైలంలో అధికారులు పూడ్చలేని గుంతలు ఆటో వాళ్ళు చొరవ చేసుకుని వారి సొంత డబ్బులతో గురువారం గోతులను పూడ్చరు. శ్రీశైల దేవస్థానం ముఖ ద్వారం నుంచి సున్నిపెంటకు పోయే దారిలో రోడ్డుకు ఇరువైపులా గుంతలు ఉండడంతో వర్షం పడినప్పుడు భక్తులకు ఇబ్బందికరంగా మారి బైకు యజమానులు యాక్సిడెంట్లు జరుగుతున్న స్థితిలో గమనించిన ఆటో యూనియన్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ అండ్ ఓనర్స్ స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతులు చేశారు.


## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



**కల్వకుర్తి, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి జరుపుకున్నారు. ఈ సందర్భంగా, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేటట్లు చూడాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, డిసిసి ప్రధాన కార్యదర్శి మిరియాల శీను, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి, ఆమంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్లేపల్లి జగన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షాకీర్, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, బిసా బాలరాజు, కౌన్సిలర్లు గోరేటి శీను, నరేష్, చిన్న మబ్బు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో సొప్ప లారీ దగ్ధం

**ఆమనగల్లు,నవంబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**



పమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా సమీపంలో సొప్ప లారీ దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే మేడిగడ్డ తండా మాజీ సర్పంచ్ గోపి నాయక్ శంకర కొండలోని తన వ్యవసాయ క్షేత్రంలో సొప్ప కోసి లారీలో ఆమనగల్లు కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మేడిగడ్డ గ్రామం దాటగానే విద్యుత్ తీగలు తగిలి లారీలో ఒకసారిగా మంటలు చెలరేగాయి. గ్రామస్థులు పోలీసులకు , ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు .అప్పటికే లారీలోని సొప్ప పూర్తిగా కాలిపోగా లారీ సగానికి పైన దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



**వెల్దండ, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ పట్టణంలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడం జరిగింది. ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర శీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రసీదు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయప్రకాష్, నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పుల్లయ్య కిష్టాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాలు మానసిక శారీరక ఉల్లాసాన్ని పెంపుదిస్తాయి

**-ఏసీపీ రాజు**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
యాచారం మండలం మాల్ లో మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన (ఎం పి ఎల్ ) MPL సీజన్-1 క్రీడా పోటీలు ముగిశాయి . విజేతలకు ఇబ్రహీంపట్నం ACP కేపీవి రాజు బహుమతులు అందజేశారు. ఏసిపి రాజ్ మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యం సాధించాలి మద్యం డ్రగ్స్ చెడు అలవాట్ల వైపు వెళ్లకుండా అలాగే ఆన్లైన్ బెట్టింగులకు వెళ్లకుండా దూరంగా ఉండాలి తమ భవిష్యత్తును ఉత్తమ మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలంటే క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని పెంపిందిస్తాయని వీలైనంత మేరకు సాయంత్రం కనీసం ఒక గంట సేపు మైదానంలో ఆడటానికి ప్రయత్నించాలి అన్నారు .క్రీడాకారులు మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని కోరారు . ఈ కార్యక్రమంలో యాచారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే 100 నంబర్ కు ఫోన్ చేయండి



-వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ కృష్ణంరాజు



-గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ కృష్ణంరాజు

**-సిఐ లిక్కీ కృష్ణంరాజు**

**యాచారం నవంబర్ 01 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్**
హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో నానక్ నగర్ గ్రామంలో సిఐ లిక్కీ కృష్ణంరాజు పర్యటించారు . గ్రామాలలో ఎప్పుడైనా ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే 100నంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దొంగతనాలు జరగకుండ అప్రమత్తంగా ఉండాలన్నారు . మరియు నానక్ నగర్ లో వాహనాలు తనిఖీ చేసి హెల్మెట్ లేకుంటే ప్రయాణం చేయవద్దని వాహనాలు చిన్న పిల్లలకు ఇవ్వవద్దని , గ్రామంలోని ప్రజలకు, చిన్నారులకు పలు సూచనలు చేశారు. గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ సిఐ లిక్కీ కృష్ణంరాజు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాషీష్ ఆయిల్ తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన బాల్ నగర్ ఎస్ ఓ టి పోలీసులు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 01 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాలనగర్ డిసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలనగర్ పియస్ పరిదిలోని శోభన్ థియేటర్ వద్ద ఎస్ఓటి,బాలనగర్ పోలీసుల సంయుక్తంగా తనిఖీలు చేశారు.ఓ వ్యక్తి బైక్ పై తరలిస్తున్న 2.5లీటర్ల హషీష్ ఆయిల్ స్వాధీనం చేయడం జరిగింది3ముగ్గురు వ్యక్తులు సుమన్, లాలు, విజయ్ కుమార్ లు అరెస్ట్..వారి దగ్గర నుండి పల్సర్ బైక్ తో పాటు 3మెబైల్స్,2.59లీటర్ల హషీష్ ఆయిల్ స్వాధీనం..ఒడిస్సా నుండి హైదరాబాద్ కు తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు గా సమాచారం...నిందితులందరూ పాత నేరస్తులుగా గుర్తింపు..సీజ్ చేసిన వాటి విలువ V 13లక్షలు ఉంటుందని అంచనా..నిందితులను రిమాండ్ కి తరలించడం జరిగింది.

## కెవిఎన్ రెడ్డికి ఘన సన్మానం

**వంగూరు, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**



వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడిగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నేత కె.వి.ఎన్.రెడ్డిని గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, కెవిఎన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సదానందం గౌడు మాట్లాడుతూ, ఉమ్మడి పాలమూరు జిల్లా జల సాధన సమితి నాయకులు, రైతుబిడ్డ కెవిఎన్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ సభ్యుడిగా నియమించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కొండారెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్స్ సంఘం జిల్లా నాయకులు భీమేశ్వర్, బాలరాజ్, శ్రీనివాస్, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## LRS దరఖాస్తుల పరిశీలనలో కీలక ముందడుగు

**-జూపల్లి:**

**చారకొండ, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో గత ప్రభుత్వంలో 2020లో దాఖలైన LRS (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తులపై తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం LRS పై సానుకూలంగా స్పందించింది. LRS దరఖాస్తులు చేసుకున్న వారందరికీ డాక్యుమెంట్లు పరిశీలించి ప్రొసీడింగ్ ఆర్డర్లు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి మొత్తం 602 LRS దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 115 దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయింది. అయితే, హద్దులు లేని ప్లాట్లు వందకు పైగా ఉన్నాయి. ఈ సందర్భంగా, దాదాపు 20 నుంచి 30 మంది దరఖాస్తుదారుల ఫోన్ నంబర్లు మారిన కారణంగా వారికి సమాచారం ఇవ్వడం కష్టంగా మారింది. కావున, LRS కోసం దరఖాస్తు చేసుకున్న వారు తక్షణమే గ్రామ పంచాయతీ కార్యాలయంలోని కార్యదర్శి కాంపెల్లి శ్రావణ్ కుమార్‌ను సంప్రదించి, ఇంటికి సంబంధించిన బిల్లులు, ఈసీ (ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్) లను సమర్పించాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నవారు వెంటనే ఈ సమాచారాన్ని పంచాయతీకి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## వంగూరులో ఫోర్ లైన్ రోడ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి





**వంగూరు, నవంబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల కేంద్రంలోని కొండారెడ్డిపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తాండ్ర గేటు నుండి ఆదిపూర్ వరకు ఫోర్ లైన్ రోడ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 21 కోట్లు కేటాయించడం జరిగింది. 7 కిలోమీటర్ల పొడుగునా పనులు జరుగుతున్నాయి. ఆర్ అండ్ బి అధికారుల సమిష్టి కృషితో త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి సహకారంతో కొండారెడ్డిపల్లి అభివృద్ధిలో బ్రాండ్ అంబాసిడర్ గా నిలుస్తుందని ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవీయన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా పరిపాలన అంటే అభివృద్ధి లక్ష్యంగా ప్రజల ముందుకు సంక్షేమ ఫలాలు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు.